విద్యావలంటీర్ల గోడు పట్టదా ?

- ఏడు నెలల వేతనాలు పెండింగ్..
- డీఈవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
- గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన విద్యావలంటీర్లు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్18 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వానికి విద్యావాలంటీర్ల గోడు పట్టడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో నిరుద్యోగులను విద్యా బోదన కోసం ప్రభుత్వ పాఠశాలల్లో (జడ్పీ హెచ్ఎస్) ఉపాధ్యాయులుగా నియమించుకున్నారు. అవసరం తీరాక వారిని పక్కన పెట్టి కనీసం వాళ్లకు రావాల్సిన పెండింగ్ వేతనాలు సైతం ఇవ్వడం లేదు. కొందరికి నాలుగు నెలలు, మరి కొందరికి ఏడు నెలల వేతనాలు రావాల్సి ఉంది. గత మార్చి నుంచి విద్యా వలంటీర్లను విధుల నుంచి పక్కన పెట్టగా అప్పటి నుంచి వేతనాల కోసం ఎదురు చూస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. జిల్లాలో 31 మందిని విద్యా వలంటీర్లుగా నియమించుకోగా వారికి రూ.12 వేల చొప్పున వేతనాలు అందించారు. అనంతరం వేతనాలు పెండింగ్‌లో పెట్టి విధుల నుంచి తప్పించారు. ఇదిలా ఉండగా గడిచిన విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఫలితాలు ఊహించిన విధంగా రాలేదని పేర్కొంటూ విద్యా వలంటీర్లను బాధ్యులను చేస్తూ అప్పటి కలెక్టర్ వారి వేతనాల్లో కోతలు విధించారు. అయినా తమ పెండింగ్ వేతనాలు ఇప్పించాలని వలంటీర్లు తమ గోడు వెల్లబుచ్చుతున్నారు. జిల్లాలో మొత్తం 31 మంది విద్యా వలంటీర్లకు రూ.17.84 లక్షలు వేతనాలు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వలంటీర్లు చివరికి సోమవారం మళ్లీ కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. వేతనాల పెండింగ్‌తో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ పెండింగ్ వేతనాలు ఇప్పించాలని అభ్యర్థించారు.

ఫార్మాసిటీ భూసేకరణ నిలిపివేయాలని వినతి

భూపాలపల్లి రూరల్ : ఫార్మాసిటీ కోసం ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ సోమవారం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడా రైతులపై పెట్టిన కేసులను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడా మహిళలతో కొందరు పోలీసుల తీరుపై చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఎనుముల తిరుపతిరెడ్డి ఎస్టీ, ఎస్సీలపై ఆసభ్యంగా కులం పేరుతో దూషిస్తూ మాట్లాడినందుకు సుమోటోగా ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రమేశ్, విద్యార్థి విభాగం నాయకులు బానోత్ మహేశ్వర్, జరుపుల భాస్కర్, కల్యాణ్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు మధుకర్ నాయక్, భూపాలపల్లి, గణపురం మండల అధ్యక్షులు సమ్మయ్య, భూక్యా పాండు, నాయకులు పద్య భాస్కర్, శివ కుమార్ పాల్గొన్నారు.

రేపు లక్నవరానికి మంత్రుల రాక

గోవిందరావుపేట, నవంబర్18 : పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు 3వ ఐలాండ్‌లోని ఫ్రీ కోప్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాటేజీలను ప్రారంభించేందుకు బుధవారం రాష్ట్ర మంత్రులు రానున్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్, టీఎస్‌టీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, టూరిజం ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్ శ్రీధర్, టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ములుగు కలెక్టర్ దివాకరతో పాటు పలువురు అధికారులు పాల్గొని కాటేజీలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

పుట్ట మధు ప్రాణానికి ప్రభుత్వానిదే బాధ్యత

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్/ మహాముత్తారం, నవంబర్ 18 : బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రాణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ మహాముత్తారం మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, నాయకులు మెండ వెంకటస్వామి, బోడా బాలాజీ, రూప నాయక్, జగపతి, జయపాల్, మహదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అగ్రకుల పరిపాలనే తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు పాలించిన దాఖలాలు లేవన్నారు. బీసీ సామాజిక వర్గంలో పుట్టిన పుట్ట మధుకర్ అగ్రకుల అహంకార ధోరణి, రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఎదుగుతున్నందున కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మధుకు ఎలాంటి హాని జరిగినా మంత్రి, ఆయన సోదరుడు బాధ్యత వహించాలన్నారు. ప్రాణహాని ఉన్న ప్రజా నాయకుడికి గన్‌మెన్లను తొలగించడం విడ్డూరమన్నారు. ఆయనను అంతమొందించాలనే కుట్రలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS
jobs Apply Now!
★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal
M: 9849987808/8309884828.
NTW-17373

WANTED HOSPITAL STAFF
★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వినతులకు సత్వరం పరిష్కారం చూపాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ


భూపాలపల్లి రూరల్ : వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 18 : ప్రజావాణిలో వచ్చిన వినతులకు జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుంచి కూడా జిల్లాకు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని వారం రోజుల్లో పరిష్కరించి, ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 52 మంది దరఖాస్తులు ఇచ్చారని కలెక్టర్ తెలిపారు. కాగా, మంగళవారం నుంచి డిసెంబర్ 7 వరకు జరుగనున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. విజయోత్సవాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశమయ్యారు. వరంగల్‌లో నిర్వహించనున్న సభకు జిల్లా నుంచి మహిళలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. డీఆర్డీవో సమన్వయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఆర్వో శ్రీనివాస్, డీఆర్డీవో అవినాశ్, ఆర్టీసీ డీఎం హిందూ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ములుగు ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ములుగురూరల్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సంపత్‌రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు 13, పెన్షన్‌కు 2, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం కోసం ఒకటి, ఇతర శాఖలకు 9 వినతులు వచ్చినట్లు తెలిపారు. వాటిని ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, డీసీవో సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, విద్యుత్ శాఖ ఇన్‌చార్జి డీఈ సదానందం, డీఏవో తేజోవతి, ఇన్‌చార్జి డీడబ్ల్యూవో శిరీష పాల్గొన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని డివిజన్ అడ్మిషన్ ఆఫీసర్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు.

20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

రేగొండ, నవంబర్ 18 : మండలకేంద్రంలో 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రజాక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలకేంద్రంలోని రైస్ మిల్లు ఆవరణలో పీడీఎస్ బియ్యం ఉన్నాయనే సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసినట్లు చెప్పారు. బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో విజిలెన్స్ అధికారులతో పాటు ఆర్ఐ నరేశ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఏటూరునాగారం, నవంబర్ 18 : మండల కేంద్రానికి చెందిన ఎస్ చెంచయ్యకు రూ.47,500 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాజాపాషా చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వావిలాల రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, బట్టు రమేశ్, పాలకుర్తి విజయ్, వెంకన్న పాల్గొన్నారు.

గిరిజన దర్బార్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

ఏటూరునాగారం, నవంబర్ 18 : గిరిజన దర్బార్‌లో సమర్పించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఐడీడీఏ పీవో చిత్రా మిశ్రా ఆదేశించారు. ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన గిరిజనుల నుంచి సోమవారం గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏవో రాజ్ కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్ఐటీఐ జగన్‌మోహన్‌రెడ్డి, ఏఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

వాజేడు, నవంబర్ 18 : ఎరువులు, పురుగు మందుల దుకాణాల యాజమనులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి తేజోవతి హెచ్చరించారు. మండలంలోని చెరుకురు, ధర్మవరం గ్రామాల్లో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్‌రిజిస్టర్లు, బిల్లు బుక్‌లతో పాటు ఈ–పాస్ బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. అలాగే, పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి ఎరువుల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయాలని సొసైటీ సీఈవో సోమ సత్యనారాయణకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వ్యవసాయాధికారి ముంజ మహేశ్ పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

వాజేడు, నవంబర్ 18 : పీహెచ్‌సీకి వచ్చే ప్రజలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ సకాలంలో వైద్యసేవలు అందించాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కోరం క్రాంతికుమార్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. అందుతున్న వైద్యం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కొమురం మహేందర్, స్టాఫ్ నర్సు మంగ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న నిర్వాహకులు

రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మహదేవపూర్, నవంబర్ 18 : మండలకేంద్రంలోని బాలుర పాఠశాల విద్యార్థి ముద్దిరాల శివ నవదీప్ డ్రాయింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం బండం రాజిరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి యువజన కళోత్సవాల్లో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. సోమవారం శివ నవదీప్‌ను హెచ్ఎం రాజిరెడ్డి, గైడ్ టీచర్ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

చిట్యాల : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

చిట్యాల/ గణపురం, నవంబర్ 18 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు అమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం చిట్యాల మండలం దూతుపల్లి, చిట్యాల, నవాబుపేట, గిద్దెముత్తారం, అందుకుతండా, గణపురం మండలకేంద్రంతో పాటు బుద్ధార, గాంధీనగర్, మైలారం, కర్కపల్లి, లక్ష్మిరెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్, పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు రాంనర్సింహారెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవీ సత్యనారాయణ, టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, ఎండీ రాజ మహ్మద్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మల్లెవేని మమత, ఏ సుగుణ, పుష్పనీల, బిక్కినేని రజిత, సమ్మక్క, మంజుల, ఐకేపీ సీసీ బాబు, మత్స్య శాఖ చైర్మన్ మల్లెబోయిన రాజు, నాయకులు మోటాపోతుల శివశంకర్ గౌడ్ విడిదినేని అశోక్, అంబడి పెల్లి సంపత్ రావు, మాల భద్రయ్య పాల్గొన్నారు.

గమ్యం చేరేవరకూ ప్రత్యేక శ్రద్ధతో చదవాలి

కృష్ణకాలనీ : విద్యార్థులు తాము ఎంచుకున్న గమ్యం చేరే వరకూ ప్రత్యేక శ్రద్ధతో చదవాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి లావుడ్య జయపాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ క్రీడామైదానంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్ మేళా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నృత్య పోటీలు, సైన్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపురం మండలం గాంధీనగర్‌లో రూ.120 కోట్ల నుంచి రూ.176 కోట్లతో ఎడ్యుకేషన్ హబ్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఎస్జీఎఫ్ క్రీడల జిల్లా కార్యదర్శి రమేశ్, 16వ వార్డ్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, యువజన శాఖ ప్రత్యేక అధికారి అన్వేశ్ పాల్గొన్నారు.

ప్రజలు అపోహలను నమ్మవద్దు : అదనపు కలెక్టర్

ములుగురూరల్, నవంబర్18 : ప్రజలు అపోహాలను నమ్మి, భయాందోళన చెందవద్దని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సంపత్‌రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జంగాలపల్లి గ్రామంలో మొత్తం 17 మరణాలు వివిధ అనారోగ్య కారణాలతో జరిగాయని తెలిపారు. దీంతో గ్రామంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుకార్లను నమ్మి ప్రజలు ఇబ్బందులు పడవద్దని, అనారోగ్య సమస్య తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యాన్ని పొందాలని సూచించారు. గ్రామస్తులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. కాగా, జంగాలపల్లిలో సోమవారం రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్ ఆధ్వర్యం లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇటీవల మరణాల గురించి తెలుసుకున్న మంత్రి సీతక్క వైద్య శిబిరంతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నీటి పరీక్షలు చేయాలని ఆదేశించారు. శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సందర్శించారు. గ్రామస్తుల్లో మూఢనమ్మకాలను పొగొట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. వైద్యాధికారి ప్రసాద్ మాట్లాడుతూ డీఎంహెచ్‌వో సూచన మేరకు మూడు రోజుల పాటు వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గామస్తులు స్వచ్ఛందంగా వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే, జంగాలపల్లిలో దెయ్యం ఉందంటూ సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ రవీందర్ హెచ్చరించారు. సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావుతో కలిసి గ్రామాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. అపోహాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న సీఈ

కబడ్డీలో కేటీపీపీ జట్టుకు బహుమతి

గణపురం, నవంబర్ 18 : పాల్వంచలోని కేటీపీపీలో ఈ నెల 7,8,9 తేదీల్లో జరిగిన ఇంటర్ ప్రాజెక్ట్ కబడ్డీ టోర్నమెంట్‌లో చెల్పూరు కేటీపీపీ జట్టు మూడో బహుమతి సాధించింది. ఈ సందర్భంగా కేటీపీపీ కబడ్డీ జట్టు కెప్టెన్ లింగంపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో చీఫ్ ఇంజినీర్ చిట్టాప్రగడ శ్రీప్రకాశ్‌కు వారు బహుమతిని అందించారు. ప్రతిభ కనబరిచిన జట్టు సభ్యులను ఆయన అభినందించారు. అలాగే టోర్నమెంట్‌లో బెస్ట్ రైడర్‌గా పొనగంటి ప్రవీణ్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కేటీపీపీ స్పోర్ట్స్ కౌన్సిల్ డీఈ రాజనర్సు, ఏడీఈ సుమన్, కబడ్డీ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ జోనల్ పోటీల్లో చిట్యాల విద్యార్థినుల ప్రతిభ

చిట్యాల, నవంబర్ 18 : కాళేశ్వరం(10)జోన్ క్రీడా పోటీల్లో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్, గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ గోల్కొండ భిక్షపతి తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని లక్షెట్టిపేట్‌లో జరిగిన పోటీల్లో అథ్లెటిక్స్ భాగంలో రాణి, ఆశ్రిత, కృష్ణవేణి, అండర్–19 హ్యాండ్ బాల్ విభాగంలో సుమశ్రీ, అండర్–14లో దీపిక, అండర్–17 ఖోఖోలో కెప్టెన్ డీ రాణి, అండర్–14లో కెప్టెన్ హిమబిందు, అండర్–17 కబడ్డీలో కెప్టెన్ సంజనశ్రీ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. సోమవారం విద్యార్థినులను వైస్ ప్రిన్సిపాల్ శ్రీజ, జేవీపీ మాలతి, పీడీ వెన్నెల, పీఈటీ శారద అభినందించారు.

లక్ష్మీ బరాజ్‌కు 30,100 క్యూసెక్కుల వరద

మహదేవపూర్, నవంబర్ 18 : లక్ష్మీ (మేడిగడ్డ)బరాజ్ కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. సోమవారం బరాజ్ ఇన్ ఫ్లో 30,100 క్యూసెక్కులు రాగా, 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.50 మీటర్ల ఎత్తులో ఉంది. వరద ప్రవాహం తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

'విమర్శలు మాని, అభివృద్ధి చేయాలి'

తాడ్వాయి, నవంబర్ 18 : పదేళ్ల పరిపాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రకాల అభివృద్ధి చేసిందని, కాంగ్రెస్ నాయకులు మరింత అభివృద్ధి చేయాల్సింది పోయి మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడ్వాయిలో గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉండగా అప్పటి చైర్మన్ గోవిందనాయక్ స్పందించి, కలెక్టర్, పీవోల దృష్టికి తీసుకుపోయారన్నారు. ఖాళీగా ఉన్న పాఠశాల భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో నిధులను కేటాయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. విషయం తెలుసుకోకుండా కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు గోస పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు మాని, అభివృద్ధి చేయాలని హితవు పలికారు. ఆయన వెంట నాయకులు రఫీక్, వసంత రావు, బాబురావు, నాగరాజు తదితరులున్నారు.

గాంధీనగర్‌లో భూ కబ్జాదారుల బరితెగింపు !

- రెవెన్యూ సూచిక బోర్డును పీకేసిన వైనం
- గుంటకు రూ.6లక్షల చొప్పున ఆర్మీ ఉద్యోగికి అమ్మకం..?

గణపురం, నవంబర్ 18 : గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో భూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో పాతిన సూచిక బోర్డును పీకేశారు. 205 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం భూమిని కొందరు కబ్జా చేశారనే వార్తలు పలు పత్రికల్లో ప్రచురితమైన విషయం తెలిసిందే.. దీనికి స్పందించిన తహసీల్దార్ సత్యనారాయణస్వామి అక్కడికి వెళ్లి ప్రభుత్వ భూమి అనే సూచిక బోర్డును శనివవారం సిబ్బందితో ఏర్పాటు చేయించారు. అయితే కబ్జాదారులు ఆదివారం రాత్రి రియల్టర్లు సూచిక బోర్డును పీకేసి భూమిని గుంటకు రూ.6 లక్షల చొప్పున ఒక ఆర్మీ ఉద్యోగికి అంటగట్టినట్లు సమాచారం. ఈ భూమి విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరుగుతుండగా కొందరు పెద్దమనుషుల అవతారం ఎత్తి ఇద్దరి మధ్య సెటిల్‌మెంట్ చేశారని సమాచారం. ఇందుకు వారి వద్ద 10 గుంటల భూమిని తీసుకొని హద్దులు ఏర్పాటు చేసి ఆ భూమిని ఆర్మీ ఉద్యోగికి అమ్మినట్లు తెలిసింది. కలెక్టర్ స్పందించి మైలారం, గాంధీనగర్ గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రూప్-3 పరీక్ష ప్రశాంతం

పోలీస్ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

ములుగు, నవంబర్18 (నమస్తేతెలంగాణ)/ గణపురం/ భూపాలపల్లి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పీ